## తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

### -హాజరైన బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్

**సదాశివపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావదినోత్సవ వేడుకలు తెలంగాణ భవన్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు, నాయకుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ ఆవిర్భావం నుంచి సాధించిన విజయాలను స్మరించుకున్నారు. తెలంగాణ అభివృద్ధిలో బిఆర్ఎస్ పార్టీ పోషించిన పాత్రను వివరించడంతో పాటు భవిష్యత్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి భారీసంఖ్యలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరై వేడుక లను విజయవంతం చేశారు. పార్టీ జెండాలు, నినాదాలతో తెలంగాణ భవన్ సందడిగా మారింది.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

# వార్త

## పుకార్లతో ఇంధన బంకుల వద్ద రద్దీ

**రాయపోల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ దొరకడం లేదంటూ సోషల్ మీడియా, టివి ఛానళ్లలో పుకార్లు వ్యాపించడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఈ పుకార్ల ప్రభావంతో సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల ప్రజలు పెట్రోల్ బంకుల వైపు పరుగులు తీస్తున్నారు. రాయపోల్‌లోని ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద రాత్రి వాహనదారులు క్యాన్లు, వాహనాలతో భారీగా చేరుకొని ఇంధనం నింపుకుంటున్నారు. అవసరానికి మించి నిల్వ చేసుకునేందుకు కొందరు ప్రయత్నించడంతో బంక్ వద్ద రద్దీ మరింత పెరిగింది. అయితే ఆధికారికంగా ఎలాంటి ఇంధన కొరత లేదని సంబంధిత అధికారులు స్పష్టం చేస్తున్నప్పటికీ, పుకార్ల కారణంగా ప్రజలు ఆందోళన చెందుతూ ముందస్తు జాగ్రత్తగా ఇంధనం నింపి నిల్వ చేసుకుంటున్నారు.

## మాడ్గిలో ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం

### -మంత్రి, మాజీ ఎంపి, మాజీ మంత్రి, చైర్మన్



ఎంపి సురేష్‌శెట్కార్‌తో కలిసి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

**మొగుడంపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మాడ్గి గ్రామంలో లబ్దిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, మాజీమంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్‌లతో కలిసి ప్రారంభించి గృహప్రవేశం చేసి లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి, ఎంపిలు గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపి సరేష్‌కుమార్ శెట్కార్, మాజీమంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్, సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ నాందారం గిరిధర్‌రెడ్డి, సిడిసి చైర్మన్ ముబిన్, మున్సిపల్ చైర్మన్ మహ్మద్ యూనుస్, గ్రామ సర్పంచి హర్షద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ



కలెక్టర్ ప్రతీక్‌జైన్‌ను కలిసిన జిల్లా ఎస్పీ పరితోష్‌పంకజ్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్‌జైన్‌ను సోమవారం జిల్లా ఎస్పీ పారితోష్‌పంకజ్, అడిషనల్ కలెక్టర్ పాండు, వివిధశాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, ఉద్యోగసంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆయా అధికారులు కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ పూలమొక్కలు, నోటు బుక్స్, పెన్నులు అందజేశారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి, ప్రజలకు మెరుగైనసేవలు అందించడంలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

## ప్రజావాణిలో సర్పంచి ఫిర్యాదు



జేసీ నగేష్‌కు ఫిర్యాదు చేస్తున్న కొత్తపల్లి సర్పంచి కుమ్మరి పద్మజగన్నాథం

**పాపన్నపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

ధాన్యం కొనుగోలుకేంద్రం ప్రారంభానికి గ్రామ ప్రథమపౌరురాలైన తనకు సమాచారం ఇవ్వకుండా కేంద్రం ప్రారంభించారని, దీంతో తనకు అవమానం జరిగిందని, ఈవిషయమై సొసైటీ సిబ్బందిపై చర్యలు తీసుకొని, మరలా పునరావృతం కాకుండా చూడాలని సదరు గ్రామ సర్పంచి మెదక్ కలెక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదుచేశారు. వివరాల్లోకి వెళితే.. పాపన్నపేట మండలపరిధిలోని కొత్తపల్లిగ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కొనుగోలుకేంద్రం ప్రారంభానికి గ్రామ ప్రథమ పౌరురాలైన పద్మకు సమాచారం ఇవ్వకుండా కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించారు. దీంతో అవమానం జరిగిందని సదరు సర్పంచి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సొసైటీ సిబ్బందిపై చర్యలుతీసుకొని ఇలాంటిసంఘటన మరల పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నారు. మాజీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు జగన్, మాజీ సర్పంచులు గురుమూర్తిగౌడ్, శ్రీనాథ్‌రావు, శ్రీనివాస్, నర్సిహ్మాగౌడ్, నాయకులు సోములు, వెంకట్రాంరెడ్డి, రాము, రామకృష్ణ, దుర్గాదాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డీజల్ కోసం రైతుల బారులు

### -దుంపులకుంటా పెట్రోల్ బంక్ వద్ద డబ్బాల క్యూ

**కొల్చారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

కొల్చారం మండలపరిధిలోని దుంపుల కుంటా పెట్రోల్ బంక్ వద్ద డీజల్ కోసం రైతులు భారీగా బారులుతీరారు. క్యూలైన్‌లో రైతులు తమ డబ్బాలను ముందుగానే పెట్టి గంటల తరబడి వేచి ఉన్నారు. ప్రస్తుతం వరి కోతపనులు జోరుగా సాగుతున్న నేపథ్యంలో డీజల్ అవసరం పెరిగింది. అయితే గత రెండు మూడు రోజులుగా డీజల్ కొరత నెలకొనడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదివారం బంక్‌కు డీజల్ చేరడంతో ఒక్కసారిగా పెద్దసంఖ్యలో రైతులు చేరుకుని క్యూలైన్‌లో డబ్బాలుపెట్టి నిలబడ్డారు. గంటల తరబడి వేచి ఉండాల్సి రావడంతో రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని డీజల్‌సరఫరా సక్రమంగా చేయాలని వారు అధికారులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపి సురేష్ శెట్కార్, సెట్‌విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్, టిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ ఎండి తన్వీర్, జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ ఎండి యూనుస్, సిడిసి చైర్మన్ మొబిన్, సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, ఈశ్వర్, మండల అధ్యక్షులు బి.శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ నాయకులు నర్సింలు, సంగమేశ్వర్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



ఓ పెట్రోల్ బంకులో క్యూలో పెట్టిన డ్రమ్స్

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### -జిల్లా కలెక్టర్ హైమావతి
### -ఊయల కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలల భద్రత, రక్షణతో పాటు మాదకద్రవ్యాల వ్యతిరేకంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారం సోమవారం ప్రారంభమైంది. ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు ఈ వారోత్సవాలను పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా సంక్షేమ శాఖ, పోలీస్ తదితర శాఖల అధికారులతో కలిసి దత్తత సహాయ కేంద్రం (అడాప్షన్ హెల్ప్ డెస్క్)తో పాటు ఊయల కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. వారోత్సవాల విజయవంతానికి ఆర్డీవోలు, ఎంపిడివోలు, పోలీస్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని వివరించారు. అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, కార్యక్రమాలను సమగ్రంగా అమలు చేయాలని పేర్కొన్నారు. మొదటిరోజు కార్యక్రమాల్లో భాగంగా దత్తత సహాయ కేంద్రం ప్రారంభించడంతో పాటు కలెక్టరేట్‌లో హాఫ్‌డే ఆఫ్టర్ కేర్ క్యాంప్ నిర్వహించారు. ఈక్యాంప్‌లో శిశుసంరక్షణ సంస్థల్లో 18 సంవత్సరాలు పూర్తి చేసిన యువతకు అనంతర సంరక్షణ (ఆఫ్టర్ కేర్), వ్యక్తిగత సంరక్షణ ప్రణాళికలు, విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ శాంతి పిల్లల మానసిక ఆరోగ్యం, అక్రమ రవాణా ప్రమాదాలు, నిరాశ్రయత, మాదక పదార్థాల వినియోగం వంటి సమస్యలపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, బాలరక్షా భవన్ కోఆర్డినేటర్ మమత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము, చైల్డ్ హెల్ప్‌లైన్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సంక్షేమ వారం ద్వారా బాలల రక్షణపై అవగాహన పెంపుతో పాటు మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హైమావతి

# బిఆర్ఎస్ జెండా గద్దె కూల్చివేతపై రభస

### -తునికి గ్రామంలో ఉద్రిక్త వాతావరణం
### -ఘటనాస్థలాన్ని సందర్శించిన నర్సాపూర్ సిఐ, ఎస్సై, పోలీస్ సిబ్బంది



పార్టీ జెండాను ఎగురవేస్తున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల దృశ్యం

**కౌడిపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

బిఆర్ఎస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీజెండాను ఎగురువేయడానికి వెళితే, పార్టీజెండా గద్దెను కూల్చివేయగా, గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సంఘటన మండల పరిధిలోని తునికిగ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. బిఆర్ఎస్ పార్టీ నాయకుల కథనం ప్రకారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు జెండా ఎగురవేయడానికిగాను ఆదివారం తునికి ఎస్సీ కాలనీలో గద్దెకు రంగులువేసి సిద్ధంచేశారు. సోమవారం ఉదయం జెండావిష్కరణ చేయడానికి వెళ్లి చూడగా గుర్తుతెలియని దుండగులు గద్దెను కూల్చి వేసారు. దీంతో తునికి గ్రామంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జెండాను గ్రామానికి చెందిన తలారి భూపాల్, ఆరెగూడెం శ్రీశైలం, పంచెమి దేవేందర్‌లు కూల్చినట్లు విశ్వసనీయ సమాచారం. కాగా, వీరుకూడా గతంలో బిఆర్ఎస్ పార్టీ లోనే కార్యకర్తలుగా ఉండేవారని, నేడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా ఉన్నారని తెలిసింది. కాగా, తునికి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీజెండా గద్దెను కూల్చిన విషయం దుమారం లేపింది. చర్చి వద్దకు పెద్ద ఎత్తున ఇరుపార్టీల కార్యకర్తల మధ్య వాగ్వివాదం జరిగి, తోపులాట చోటుచేసుకుంది. విషయం తెలిసిన వెంటనే నర్సాపూర్ సిఐ జాన్‌రెడ్డి, ఎస్సై రంజిత్‌కుమార్ రెడ్డిలు తమ పోలీస్‌సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకొని ఇరువర్గాల కార్యకర్తలను చెదరగొట్టి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతింపచేశారు. పార్టీ నాయకులు కూల్చిన గద్దె వద్దనే బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి, ఆవిర్భావ ఉత్సవాలను జరుపుకోవడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తీగల శంకరయ్య ఫిర్యాదు మేరకు సిఐ జాన్‌రెడ్డి కేసు నమోదుచేసుకొని, దర్యాప్తుచేస్తున్నారు. కాగా, 15 సంవత్సరాల క్రితం నుండి ఈగద్దెవద్ద బిఆర్ఎస్ పార్టీ జెండావిష్కరణ చేయడం జరిగిందని పార్టీ శ్రేణులు తెలియజేశారు. ఈస్థలం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆరోపిస్తున్నవారి సొంతస్థలంలో ఉన్నందున కూల్చివేసినట్లు పోలీస్‌ల ఎదుట తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌పార్టీ గద్దెని దౌర్జన్యంగా లాక్కోవడం సిగ్గుచేటు: మండలపార్టీ అధ్యక్షులు పట్లోరి శ్రీనివాస్‌రావు...**

కాంగ్రెస్‌పార్టీగద్దెని దౌర్జన్యంగాలాక్కుని, బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం సిగ్గుచేటని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు పట్లోరి శ్రీనివాస్‌రావు ఎద్దేవా చేసారు. తునికి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు బలవంతంగా కాంగ్రెస్ గద్దెకి గులాబీరంగు పులిమి జెండా ఆవిష్కరించడం శోచనీయమని ఆయన తెలిపారు. దానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సారా రామాగౌడ్ రావడం అగ్నికి ఆద్యం పోసినట్లు అయ్యిందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఇంకా వారి పరిపాలనే కొనసాగుతున్నట్లుగా ఊహల్లో ఉన్నారని అన్నారు. పైగా కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేయడం కోసం కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు.

## రాజీవ్ పార్క్ సత్వరమే పునరుద్ధరణ: జగ్గారెడ్డి

### -రూ.3 కోట్ల నిధులతో పనులు

**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

సంగారెడ్డిలోని రాజీవ్ పార్క్ పునరుద్ధరణ పనులు రూ.3 కోట్ల వ్యయంతో శరవేగంగా కొనసాగుతున్నాయి. టిపిసిసి వర్కింగ్‌ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సోమవారం పార్క్‌ను సందర్శించి పనులను పరిశీలించి మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. పార్క్ ప్రధాన ప్రవేశద్వారం వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం పరిసరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, ప్రస్తుత బ్లాక్‌గ్రానైట్ స్థానంలో కొత్త టైల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. పార్క్‌లో పాడైన మ్యూజిక్ ఫౌంటెన్ స్థానంలో ఆధునాతన మ్యూజిక్ ఫౌంటెన్ ఏర్పాటుచేసి, ప్రతి రోజు సాయంత్రం రెండుపాటలతో ఫౌంటెన్ ప్రదర్శన ఉండేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్‌కు ఫోన్‌ద్వారా సూచించారు. అధికారులు వివరించిన మేరకు, ప్రస్తుతం మంజూరైన రూ.3 కోట్ల నిధులు కేవలం పునరుద్ధరణ పనులకే సరిపోతాయని తెలిపారు. అదనంగా 2డి, 3డి లేజర్ ఫౌంటెన్లు, మిగిలిన అభివృద్ధి పనుల కోసం పూర్తి ప్రతిపాదనలు బుధవారం లోగా సిద్ధం చేయాలని జగ్గారెడ్డి ఆదేశించారు. పార్క్‌లో ప్రత్యేక కృత్రిమ పాండ్ నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే స్కేటింగ్‌గ్రౌండ్ ఏర్పాటు కూడా జరుగుతున్నట్లు వెల్లడించారు. సిఎం రేవంత్‌రెడ్డి సంగారెడ్డి పర్యటన నేపథ్యం లో మే 10లోగా పార్క్‌లో గ్రీనరీ, వాకింగ్ ట్రాక్, కాంపౌండ్‌వాల్ పనులను పూర్తిచేసి, పార్క్ ముందుభాగాన్ని సిద్ధంచేసి ముఖ్యమంత్రితో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించేలా ఏర్పాట్లుచేయాలని అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, డిఈ, నాయకులు తోపాజి అనంత్‌కిషన్, కూన సంతోష్, కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పార్కు ను సందర్శించిన జగ్గారెడ్డి దృశ్యం

## సింగూరు ప్రాజెక్టులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

**పుల్‌కల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

సింగూరుప్రాజెక్టులో గుర్తుతెలియని మగవ్యక్తి మృతదేహాన్ని (40నుంచి45 ఏళ్లు)కనుగొన్నారు. గోనెసంచిలోకట్టి నీటిలోపడేసినశవాన్ని జలవిద్యుత్‌కేంద్రం వద్ద ఉన్న హోంగార్డుసిబ్బంది గుర్తించి పోలీసులు సమాచారం ఇవ్వగా జోగిపేట సిఐ అనిల్‌కుమార్ సంఘటనాస్థలం వద్దకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. నాలుగైదురోజుల క్రితం హత్యచేసి గోనెసంచిలో కట్టేసి సింగూరు ప్రాజెక్టులో పారేసినట్లుగా ఆనవాళ్లు కనపడుతున్నాయి. మృతదేహం కుళ్లిపోయి ఉండటంతో శవానికిపోస్టుమార్గం సంఘటనాస్థలంలోనే నిర్వహించి జెసిబి సహాయంతో గొయ్యితవ్వించి సదాశివపేటమండలం మాలపాడుగ్రామ శివారులో మంజీరానది వంతెన దిగువభాగంలో పూడ్చిపెట్టేలా సిఐ చర్యలు తీసుకున్నారు. గుర్తుతెలియని మృతదేహాన్ని గుర్తిస్తే పుల్‌కల్, జోగిపేట పోలీసు ఠాణాలకు సమాచారం అందించాలని సిఐ అనిల్‌కుమార్ సూచించారు.

## కారు, బైక్ ఢీ: తమ్ముడు మృతి, అన్న పరిస్థితి విషమం

**నారాయణఖేడ్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

సంగారెడ్డి జిల్లా నేషనల్ 161 జాతీయ రహదారిపై ఆదివారం అర్థరాత్రి బాచేపల్లి శివాలయ సమీపంలో ఘోర దుర్ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, కారు, బైకును బలంగా ఢీకొట్టడంతో కొత్తపల్లి గ్రామానికి చెందిన చాకలి రాజు(23) సంఘటనాస్థలంలోనే మృతిచెందాడు. చాకలి సాయిలు(38) పరిస్థితి విషమించడంతో స్థానికులు నారాయణఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైనవైద్యంకోసం వైద్యులు హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్‌కు వెళ్లాలని సూచించారు. సంఘటనాస్థలాన్ని పరిశీలించిన పోలీసులు తండ్రి భాగయ్య ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేపట్టారు.

## బైకు దొంగల అరెస్టు, నాలుగు వాహనాల స్వాధీనం



**జహీరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి వారినుండి నాలుగుబైకులు స్వాధీనంచేసుకున్నారు. ఇందుకు సంబంధించి పట్టణ ఎస్సై కె.వినయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం జహీరాబాద్‌లోని ఓల్డ్‌చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీచేస్తుండగా నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా రెండు మోటార్ సైకిల్స్ పైన కనిపించగా, వారు పోలీస్ వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీస్‌లు వెంబడించి వారిని పట్టుకొని విచారించగా, వారిపేర్లు జంథీ అభిషేక్, కంబళి ఆకాష్, ఇద్దరు మైనర్ బాలురు అని తెలిసింది. వారిని వారి మోటార్ సైకిల్ డాక్యుమెంట్స్ కోసం విచారించగా, వారు ఏప్రిల్ 7,8 తేదీల్లో రాత్రి పట్టణంలో వివిధ కాలనీలలో మొత్తం 4 మోటార్ సైకిళ్లను దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని ఎస్సై వివరించారు. వెంటనే వారిదగ్గర ఉన్న రెండు మోటార్ సైకిళ్లను స్వాధీన పరుచుకొని, ఇంకా రెండు మోటార్ సైకిళ్లను గురించి విచారించగా, పక్కనే ఒక ప్రైవేటుస్థలంలో పొదలలో దాచారని, కాగా వాటిని కూడా స్వాధీన పరుచుకున్నామన్నారు. ఈమేరకు వారిని అరెస్ట్‌చేసి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. దొంగలించబడిన మోటార్ సైకిల్స్ యజమానులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఈకేసుకు సంబంధించిన సమాచారం గురించి ఐడి పార్టీ హెడ్ కానిస్టేబుల్ నర్సిములు, కానిస్టేబుల్స్ అస్లాం, ఓందేవ్, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో జోరుగా ఎర్రరాళ్ల తవ్వకాలు

### -అనుమతులు లేకుండానే వాహనాల్లో తరలింపు
### -ప్రభుత్వ ఖజానాకు గండి
### -అడ్డుకునే అధికారులెక్కడండి



అక్రమంగా ఎర్రరాయి తవ్వకాలు కొనసాగుతున్న దృశ్యం

**మొగుడంపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

మండలంలోని పలుగ్రామాల్లో అక్రమంగా ఎర్రరాయి తవ్వకాలు, రవాణా బహిరంగంగా కొనసాగుతున్నా పట్టించుకునే అధికారులు కరువయ్యారు. ప్రభుత్వఖజానాకు గండి పడుతున్నా అడ్డుకునేందుకు అధికారులు ముందుకు రాకపోవడం పట్ల ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని విట్టునాయక్ తండా, పడియాల్ తండా, జాడిమల్కాపూర్ ప్రాంతాల్లో భూగర్భ ఖజానాలను అక్రమార్కులు రాత్రి, పగలు తేడాలేకుండా అడ్డంగా తవ్వేసుకుని అమ్మేసుకుంటున్నా సంబంధిత అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తుండటం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ శివారులోని అసైన్డ్ భూముల్లో, పచ్చని చెట్లను కొట్టేసి యంత్రాల సహకారంతో తవ్వుతూ ఎర్రరాయిని వెలికి తీసి లారీల్లో యథేచ్ఛగా అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఆయా గ్రామాల్లో ఎర్రరాయి తవ్వకాలు అధికారుల కనుసన్నల్లోనే కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. అక్రమంగా భూఖనిజాలను తోడేస్తే, పచ్చని చెట్లను నరికేస్తూ పర్యావరణానికి ఓ వైపు ముప్పు కలిగిస్తూ మరో వైపు ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి అక్రమార్కుల అక్రమపనులకు అడ్డుకట్టవేసి పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని మండలప్రజలు సూచిస్తున్నారు.



స్వీయగణన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పోలీసు కమిషనర్ సజ్జనార్

## స్వీయగణన పోస్టర్ ఆవిష్కరణ

**జూబ్లీహిల్స్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** జనాభా లెక్కల్లో భాగంగా సోమవారం బంజారాహిల్స్‌లోని ఐసిసిసిలో నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ స్వీయగణనకు సంబంధించిన అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని ప్రజలంతా వారి స్వీయ గణన చేసుకోవాలని కోరారు. జూబ్లీహిల్స్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శంకర్ పాల్గొన్నారు.

### ఉస్మానియా ఆసుపత్రిలో టెక్నీషియన్లకు

## మూడు నెలల జీతాలు లేవు...

**అఫ్జల్‌గంజ్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే అతిపెద్ద ఆసుపత్రుల్లో ఒకటైన ఉస్మానియా ఆసుపత్రిలో విధులను నిర్వహించే జీతాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బంది పాలవుతున్నారు. సోమవారం టెక్నీషియన్లు జీతాలు ఇవ్వాలని ఆందోళన చేపట్టారు. మూడు నెలల నుంచి తమకు రావాల్సిన జీతాలు పెండింగ్‌లో ఉన్నాయంటూ విధులన బహిష్కరిచి ఆసుపత్రి ప్రాంగణంలో నిరసన చేపట్టారు. ప్రతినెలా జీతాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్షణమే పెండింగ్ జీతాలను విడుదలచేయాలని ల్యాబ్ టెక్నీషియన్లు డిమాండ్ చేశారు. బడ్జెట్ విడుదల కాలేదని అధికారులు చెబుతున్నారని, కాని తమ కుటుంబాలు గడవడం కష్టమతుందని వాపోయారు. అయితే టెక్నీషియన్లు మెరుపు ధర్నాకు దిగడంతో ల్యాబ్ పరీక్షలు, ఇతర వైద్య సేవలకు అంతరాయం కలిగింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేసిన చేసినప్పటికి రోగులు ఇబ్బందుల పాలయ్యారు. కాగా ఫార్మాసిస్టులకు మూడు నెలల జీతాలు రావడంలేదని తెలిసింది.

## సాహిత్యం సమాజానికి దిక్సూచి

### కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య ఎన్.గోపి



విజయమాధవికి సులోచనారాణి పురస్కారం ప్రదానం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి, ఏప్రిల్ 27(ప్రభాతవార్త) :** సాహిత్యం సమాజానికి దిక్సూచి వంటిదని, ప్రవాసంలో ఉన్నా మాతృభాషపై మమకారంతో రచనలు చేయడం అభినందనీయమని ప్రముఖ కవి, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య ఎన్.గోపి అన్నారు. సోమవారం సాయంత్రం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ని కళా వెంకటదీక్షితులు కళా వేదికలో వంశీ ఇంటర్నేషనల్, లేఖిని రచయిత్రుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత్రి శ్రీమతి విజయ మాధవి గొల్లపూడికి 'యద్దనపూడి సులోచనారాణి వంశీ లేఖిని ప్రవాస భారతీయ సాహితీ పురస్కారం2026 అందజేసి ఘనంగా సత్కరించే కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత కళా బ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, లేఖిని అధ్యక్షురాలు ప్రముఖ రచయిత్రి అత్తలూరి విజయ లక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా విజయ మాధవి గొల్లపూడి రచించిన నీ జీవితం నీ చేతిలో కథా సంపుటిని ఆవిష్కరించి ప్రసంగించారు. ఆకాశవాణి పూర్వ సంచాలకులు డాక్టర్ నాగ సూరి వేణుగోపాల్ సభాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మానవీయ సంబంధాలను కథా వస్తువులుగా మలచడంలో విజయ మాధవి ప్రతిభ కనబరిచారని కొనియాడారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన జర్నలిస్ట్ రెంటాల జయదేవ, ప్రత్యేక అతిథి పెయ్యేటి రంగా రావు మాట్లాడుతూ యద్దనపూడి సులోచనారాణి పేరుతో పురస్కారాన్ని అందజేయడం విశేషమన్నారు. ఈ సందర్భంగా పెయ్యేటి శ్రీదేవి కథలపై జి.ఎస్.లక్ష్మి, షమీర్ జానకి బృందం, అలాగే యద్దనపూడి నవలలపై మాలా కుమార్, చెంగల్వల కామేశ్వరి బృందం విశ్లేషణాత్మక ప్రసంగాలు చేశారు. వంశీ సంస్థల వ్యవస్థాపకులు యాక్టర్ డాక్టర్ వంశీ రామరాజు, వంశీ మేనేజింగ్ ట్రస్టీ శైలజ సుంకరపల్లి, లేఖిని అధ్యక్షురాలు లేఖిని అధ్యక్షురాలు అత్తలూరి విజయలక్ష్మి, రచయితలు, సాహితీప్రియులు పాల్గొన్నారు.

## జై తెలంగాణ... నినాదాలతో మార్మోగిన మణికొండ



బిఆర్ఎస్ జెండాను ఎగురవేస్తున్న సీతారాం ధూళిపాళ

**నార్సింగి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** సోమవారం మణికొండ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చేసిన జై తెలంగాణ, జైజై తెలంగాణ నినాదాలతో మారుమ్రోగిపోయింది. మణికొండలోని పలు ప్రాంతాలలో బిఆర్ఎస్ జెండాలు ఎగురవేసి వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా అవకాశాలు ఇచ్చారని, ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు కాకుండా నిరాధారమైన కేసులు పెట్టడం, దృష్టి మళ్లింపు రాజకీయాలతో కాలయాపన చేస్తుందన్నారు. ఇకపై కేసీఆర్ జనం మధ్యలోకి వచ్చి కాంగ్రెస్ పాలనను కడిగిపారేయబోతున్నారన్నారు. ప్రజల సమస్యల పట్ల ఉద్యమించబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమలో బిఆర్ఎస్ నాయకులు బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి, ధన్‌రాజ్, అండే లక్ష్మణ్ రావ్, ఏర్పుల శ్రీకాంత్, బుద్దోలు బాబు, శ్రీనివాస్‌చారి, యాలాల కిరణ్, సుమనళిని, చెరుకూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌డి ప్రవేశాలకు మౌఖిక పరీక్షలు

### తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు

**నాంపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని వివిధ కోర్సులలో పిహెచ్‌డి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రవేశాల ప్రక్రియలో భాగంగా ఈ మౌఖిక పరీక్షలు నిర్వహించేందుకు విశ్వవిద్యాలయం నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ ప్రాంగణంలో సంగీతం, జానపద కళల కోర్సులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు, వరంగల్ ప్రాంగణంలోని జానపద గిరిజన విజ్ఞానపీఠం విద్యార్థులకు ఈ నెల 30వ తేదీన మౌఖిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా తెలుగు సాహిత్యశాఖకు సంబంధించిన అభ్యర్థుల కోసం మే 1వ తేదీన మౌఖిక పరీక్షలు జరపనున్నట్లు తెలిపారు. మౌఖిక పరీక్షల ద్వారా అభ్యర్థుల పరిశోధన సామర్థ్యం, అంశంపై అవగాహన, అకాడమిక్ ప్రతిభను సమగ్రంగా అంచనా వేస్తామని పేర్కొన్నారు. ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, గుర్తింపు పత్రాలు, అవవసరమైన ఇతర పత్రాలను వెంట తీసుకురావాలని రిజిస్ట్రార్ అభ్యర్థులకు సూచించారు.



యూసుఫ్‌గూడలో జెండావిష్కరిస్తున్న సునీతగోపీనాథ్



కార్వాన్‌లో జీవన్ సింగ్...



తిరుమలగిరిలో గజ్జెల నాగేశ్...



బోయిన్‌పల్లిలో జక్కుల మహేశ్వర్‌రెడ్డి...



కెపిహెచ్‌బిలో మాజీ కార్పొరేటర్ మందాడి...



ఆల్విన్ కాలనీలో ఎర్రబెల్లి సతీష్‌రావు...



కూకట్‌పల్లిలో...





నిజాంపేట్‌లో...



మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో...



131 డివిజన్‌లో...



సుభాష్ నగర్ డివిజన్‌లో...



అడ్డగుట్టలో మాజీ కార్పోరేటర్ లింగాని ప్రసన్న...

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జూబ్లీహిల్స్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడ, షేక్‌పేట, రహమత్ నగర్, బోరబండ తదితర డివిజన్లలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాగంటి సునీతగోపీనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో యూసుఫ్‌గూడ డివిజన్ కార్పొరేటర్ రాజ్‌కుమార్‌పటేల్, పలువురు నేతలు పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో మాగంటి సునీతగోపీనాథ్ పాల్గొన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఫిల్మ్‌నగర్, వెంకటేశ్వరకాలనీ, బంజారాహిల్స్, ఖైరతాబాద్ డివిజన్లలో నిర్వహించిన కార్యక్రమంలో జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వెంకీ ముదిరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**గుడిమల్కాపూర్‌లో...**

**కార్వాన్, ఏప్రిల్ 27(ప్రభాతవార్త) :** కార్వాన్ నియోజకవర్గంలోని గుడిమల్కాపూర్ గోల్డెన్ ప్యాలెస్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జి ఠాకూర్ జీవన్‌సింగ్ హాజరై పార్టీ పతాకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంబటి శ్రీనివాస్, గున్నాల రంగారెడ్డి, పట్లూరి రఘు వీరా, జ్యోతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరిలో...**

**కంటోన్మెంట్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ అవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం కంటోన్మెంట్ 7వ వార్డు తిరుమలగిరిలో బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నేతలు సత్యనారాయణగౌడ్, కుమార్ ముదిరాజ్ గౌడ్, దేవులపల్లి శ్రీను, రావుల సతీష్, పనస సంతోష్, మురళీ యాదవ్, శేఖర్,నిత్య, నవీన్, గణేష్, సంతోష్‌గౌడ్, విజయలక్ష్మి, శిరీష పాల్గొన్నారు.

**అడ్డగుట్టలో...**

**అడ్డగుట్ట, ఏప్రిల్ 27ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం అడ్డగుట్ట బస్టాప్, తుకారాంగేట్, రియోపాయింట్ ప్రాంతాల్లో పార్టీ జెండాను మాజీ కార్పోరేటర్ లింగాని ప్రసన్నశ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు లింగాని శ్రీనివాస్ నక్క మధు, మనోహర్, సత్తయ్యగౌడ్, వసంత, శ్రీనివాస్‌గౌడ్, అమర్, దేవయ్య, మల్లేశ్, నర్సింగ్, ఎండి.ఇస్మయిల్, శ్రీరామ్ నాయక్, శివ, రామస్వామి, రామప్ప, విమల, విజయ, భాగ్య పాల్గొన్నారు.

**బోయిన్‌పల్లిలో...**

**కంటోన్మెంట్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బోయిన్‌పల్లి చౌరస్తాలోని తెలుగుతల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ జెండాను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బోర్డు మాజీ మెంబర్లు పాండుయాదవ్, లోకనాథం, నళిని కిరణ్, అనితా ప్రభాకర్, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

**కెపిహెచ్‌బి కాలనీలో...**

**కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని కెపిహెచ్‌బి కాలనీలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి 9వ ఫేస్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు పాల్గొన్నారు.

**ఆల్విన్ కాలనీలో...**

సోమవారం బిఆర్ఎస్ పార్టీ నేత ఎర్రబెల్లి సతీష్‌రావు ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ గుడ్విల్ చౌరస్తా, సుభాష్ చంద్రబోస్ కాలనీలలో పార్టీ జెండా ఎగరవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అనిల్‌రెడ్డి, రాములుగౌడ్, సురభి రమేష్‌రావు, సమ్మద్, జూపల్లి జనార్ధన్‌రావు, శ్రీనివాస్, సాయిగౌడ్ పాల్గొన్నారు.

**కూకట్‌పల్లిలో...**

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి డివిజన్ ప్రకాష్ నగర్‌లో టిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగురి ప్రభాకర్, కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బొట్టు విష్ణు తదితరులు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన నాయకులు నైనేని అభిలాష్‌రావు, బంతుల చైతన్య, ఉదిగి మహేష్, సిరిగాని పవన్, నూనె రాజు, శ్రీధర్ రెడ్డి, కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

**నిజాంపేటలో...**

**నిజాంపేట్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవంవేడుకలు సీఎంసీ నిజాంపేట సర్కిల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. అమరవీరుల స్తూపం, తెలంగాణతల్లి విగ్రహం, ఎన్టీఆర్ సర్కిల్, జగన్ స్టూడియో, రాజీవ్‌గాంధీ నగర్ తదితర ప్రాంతాలతో పాటు మొత్తం 17 చోట్ల పార్టీ జెండాలను ఆవిష్కరించి స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నిజాంపేట సర్కిల్ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్, మాజీ ప్రజాప్రతినిధులు రవికిరణ్ వాకలపూడి, ఆగం రాజు, సుజాత, సతీష్ సాంబ శివారెడ్డి, అజయ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ కార్యాలయంలో...**

**దుండిగల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువకులు పాల్గొన్నారు.

**131 డివిజన్‌లో...**

**జీడిమెట్ల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** 131వ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, నాయకులు కిషోర్ చారి, సతిరెడ్డి, నసీర్, దిలీప్, నగేష్, గంగాధర్, యాదగిరి, నరసింహరెడ్డి, అజయ్, వెంకట్, రమణరెడ్డి, సాయి, స్వప్న, మధుకర్ తదితరులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జెండావిష్కరణలో అర్చన జయప్రకాష్

**సుభాష్ నగర్ డివిజన్‌లో...**

**జీడిమెట్ల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ఎస్ఆర్ నాయక్ నగర్ పరిధిలోని ఆలూరి వెంకట శేషాచారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించగా, కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అపూర్వ కాలనీ తిప్పారెడ్డి, వల్లభనేని రమణ, పాలంకి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**రాజేంద్రనగర్‌లో...**

**అత్తాపూర్ ఏప్రిల్ 27,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ మళ్లీ తిరుగులేని శక్తిగా ఎదిగి రాష్ట్రంలో అధికారంలోకి రాబోతుందని రాజేంద్రనగర్ మాజీ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం బిఆర్ఎస్ 28వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్చన జయప్రకాష్ హాజరై బిఆర్ఎస్ నేతలతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

### బిసి కులగణనపై కేంద్రం స్పష్టత ఇవ్వకపోతే

## ప్రధాని పర్యటనను అడ్డుకుంటాం

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్





అభివాదం చేస్తున్న బిసి నేతలు

**సైఫాబాద్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** బిసి కులగణనపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వకుండా జాతీయ జనగణనలో దేశ ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొనాలని ప్రధాని నరేంద్రమోదీ పిలుపునివ్వడం బిసిలను నమ్మించి మోసం చేయడమేని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. గత ఏడాది ఏప్రిల్ 30వ తేదీన ఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో జాతీ జనగణనలో సమగ్ర కులగణన చేపడతామని నిర్ణయిం తీసుకుని ఆదివారం నుంచి ప్రారంభమైన జనగణనలో బిసిలను లెక్కి ంచకుండా కేంద్రం మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు. సోమవారం బిసి కార్యాలయంలో ఎపి, తెలంగాణ బిసి నాయకుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్ని ప్రసంగించారు. సమావేశానికి కుందారం గణేషాచారి అధ్యక్షత వహించారు. జాజుల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 33 ప్రశ్నావళిని రూపొందించి 34వ ప్రశ్నగా బిసి కుటుంబాలను ఎందుకు చేర్చలేదని, బిసి కులాలను లెకి ంచకుండా జాతి జనగణనను ఎన్ని సార్లు లెక్కించిన బిసిలకు ఒరిగేది ఏమిలేదని, బిసిలకు ప్రయోజనం లేని జాతి జనగణన ఎవరి కోసమని ప్రశ్నించారు. బిసిల కులగణనపై బిజెపి సరైనా సమాధానం ఇవ్వకుంటే మే 10వ తేదీన నరేంద్రమోదీ చేపట్టబోయే తెలంగాణ పర్యటనను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. బిసి సంక్షేమ సంఘం ఎపి రాష్ట్ర అధ్యక్షుడు కేసిన శంకర్ రావు మాట్లాడుతూ మహిళాబిల్లును అడ్డుకుంటున్న వారు మహిళా ద్రోహులంటున్న బిజెపి బిసి మహిళలకు సబ్‌కోటా కల్పిస్తామని ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు. మహిళా ఆగ్రహ సభలు నిర్వహిస్తున్న బిజెపి ఏ మహిళల ప్రయోజనాల కోసం బిల్లు తీసుకువస్తూందో సమాధానం చెప్పాలని, దేశంలోని 40 కోట్ల మంది బిసి మహిళల ఆకాంక్షలను గౌరవించకుండా 10 శాతం ఉన్న మహిళల కోసం మహిళా బిల్లును తీసుకువస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బిసి నేతలు గుజ్జ కృష్ణ, కుల్కచర్ల శ్రీనివాస్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం బిసి రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు జరపాలి

### రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో జరగబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని కొందరు మంత్రులు, అధికారులకు రహస్య ఆదేశాలు జారీచేసినట్లు తెలుస్తోందని, ప్రభుత్వం తన బీసీ వ్యతిరేక వైఖరిని మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని కృష్ణయ్య కోరారు. గతంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 17 శాతం రిజర్వేషన్లు తగ్గించి అన్యాయం చేశారని, మున్సిపల్ ఎన్నికల్లో 28 శాతం రిజర్వేషన్లు తగ్గించారని ఆందోళన వ్యక్తం చేసారు.

అయినప్పటికీ బీసీలు ఐక్యంగాపోరాడి పంచాయతీల్లో 53 శాతం, మున్సిపాలిటీల్లో 68 శాతం స్థానాలు గెలుచుకుని తమ సత్తా చాటారని ఆయన గుర్తు చేశారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన జరుగుతాయి.. ఖచ్చితంగా 42 శాతం కోటాను అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. రిజర్వే షన్లపై ఉన్న కోర్టు ఖిస్టేకీను తొలగించడానికి ప్రభు త్వం చిత్తశుద్ధితో ప్రయత్నించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం జరిగే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీల పట్ల వివక్ష చూపుతున్నారని కృష్ణయ్య విమర్శించారు. జనాభా నిష్పత్తి ప్రకారం 9 మంది బీసీ మంత్రులు ఉండాలి, కానీ కేవలం ముగ్గురికే అవకాశం ఇచ్చి, వారికి కూడా ప్రాధాన్యత లేని శాఖలు కేటాయించారని, కలెక్టర్లు, ఎస్పీలు, డీఎస్పీలు వంటి కీలక పోస్టుల్లో బీసీలకు తగిన ప్రాధాన్యం కల్పించలేదని, చివరకు బీసీ శాఖకు బీసీ అధికారిని నియమించకపోవడం శోచనీయమన్నారు. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా బీసీ విద్యార్థుల చదువులకు అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు.

బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల పక్షాన నిలబడకుండా, మీడియాను లేదా నాయకులను బెదిరించి పాలన సాగిస్తామంటే అది ఎంతో కాలం సాగదు. ఇప్పటికైనా 42 శాతం రిజ ర్వేషన్లు ప్రకటించకుండా ఎన్నికలకు వెళితే బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదు అని హెచ్చరించారు.



అవగాహన కల్పిస్తున్న హైడ్రా సిబ్బంది

## పాతబస్తీలోని అగ్నిప్రమాదాలపై అవగాహన

**చార్మినార్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ ఫత్తర్‌గట్టిలోని పలు వ్యాపార షాపులలో సోమవారం హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ పర్యవేక్షణలో హైడ్రా సిబ్బంది ప్రమాదాలు జరిగే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఫత్తర్‌గట్టిలోని మగ్దూమ్ వస్త్రాల షాపు, రాయల్ షూ మార్ట్‌తో పాటు పలు షాపులలో హైడ్రా సిబ్బంది అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో ఏలా వ్యవహరించాలి, తీసుకోవలసిన జాగ్రత్తలపై విపులంగా వివరించారు. షాపులలోని ప్రతీ ఫ్లోర్‌కు ఫైర్ ఎక్స్‌మిషన్ తప్పకుండ పెట్టుకోవాలని, షాపులలో ఉన్న పాత విద్యుత్ వైర్లు తొలగించి కొత్త విద్యుత్ వైర్లను ఏర్పాటు చేసుకోవాలని హైడ్రా సిబ్బంది వ్యాపారులను కోరారు. ఇప్పటి వరకు పాతబస్తీలోని పదిహేను షాపులలోని వ్యాపారులకు హైడ్రా సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హైడ్రా చార్మినార్ సర్కిల్ ఎస్ఎఫ్ఓ పద్మయ్య, హైడ్రా మార్షల్ సత్యనారాయణ, మేనేజర్ కరుణాకర్, అసిస్టెంట్ మేనేజర్ గోపీతో పాటు పలువురు హైడ్రా సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ వస్తువులు అమ్ముతున్న ఇద్దరు అరెస్ట్

**అఫ్జల్‌గంజ్, ఏప్రిల్ 27ప్రభాతవార్త:** బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ ఎలక్ట్రిక్ వస్తువులు అమ్మకాలు చేస్తున్న ఇద్దరిని ఖైరతాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్‌చేశారు. తదుపరి విచారణ నిమిత్తం పోలీసులకు అప్పగించారు. పోలీసుల కథనం ప్రకారం... అబిడ్స్ ట్రూప్‌బజార్‌లోని రెండు షాపులపై ఖైరతాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్ దాడులు చేసి సుమారు 3లక్షల విలువైన నకిలీ సరకును సీజ్ చేశారు. పాలిక్యాబ్, గోల్డ్‌మెడల్, విగార్డ్‌పేర్లతో నకిలీ వైర్లు, స్విచ్‌లు, సాకెట్లు అమ్మకాలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించి షాపు యాజమానులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. ఈ కేసును సుల్తాన్‌బజార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## గాంధీ ఆసుపత్రిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

**సంజీవరెడ్డి నగర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారంపై.. మృతి చెందిన వ్యక్తి పేరు ప్యారేలాల్ వయసు సుమారు 45 సంవత్సరాలు. ఎర్రగడ్డ ప్రాంతంలో బిక్షాటన చేస్తూ రోడ్డు పక్కన నివసించేవాడు. ఈ వ్యక్తి అనారోగ్యానికి గురవడంతో ఏప్రిల్ 24, 2026న ఎర్రగడ్డ బస్టాండ్ వద్ద పడుకుని ఉండగా పోలీసులు గుర్తించి అంబులెన్స్ ద్వారా గాంధీ ఆసుపత్రికి తరలించి చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ 26వ తేదీ ఉదయం మృతి చెందాడు. మృతుడి పూర్తి వివరాలు ఎవరికైనా తెలిసినట్లయితే సనత్‌నగర్ పోలీసులను సంప్రదించాలని కోరుతున్నారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 8712680280, 8712680289

## శ్రీభూనీల సమేత రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవాలకు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

**కొల్చారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
కొల్చారం మండలపరిధిలోని రంగంపేటగ్రామంలో ప్రసిద్ధిచెందిన పురాతన శ్రీభూనీల సమేత రంగనాయకస్వామివారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 26వ తేదీ నుంచి మే1వ తేదీవరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ వెల్లడించింది. ఈ ఉత్సవాలను రంగనాయకస్వామి ఉత్సవ కమిటీ, భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల ప్రారంభంలో భాగంగా సోమవారం ఆలయంలో స్వామివారికి అభిషేకం, అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఎదుర్కోలు, శేషవాహన సేవలను ఘనంగా జరిపారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెరువుల పునరుద్ధరణ ఎంతో అవసరం

**-సర్పంచి భవాని బాలకృష్ణ**

**మర్కుక్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
గ్రామాల్లో చెరువుల పునరుద్ధరణ ద్వారా భూగర్భ జలాలు పెరగడంతో పాటు రైతులకు, ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం కలుగుతుందని సర్పంచ్ భవాని బాలకృష్ణ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో గల బసాన్‌కుంట చెరువులో ఉపాధిహామీ పనులను సర్పంచ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుధాకర్, వార్డుసభ్యులు కరుణాకర్, మల్లేష్, శ్రీనివాస్, రాజు, కరుణాకర్, బాబు, నవీన్, రాజశేఖర్, పులేందర్, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
సిద్దిపేట జిల్లా పొన్నాల గ్రామంలో వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల, జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. రానున్న వానాకాలం సాగుకు రైతులను సిద్ధంచేయడం, ఆధునిక సాగుపద్ధతులపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈకార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సిద్దిపేట అర్బన్ మండలానికి చెందిన వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీమతి మీరా, పొన్నాల గ్రామ సర్పంచ్ వెంకటయ్య, నాంచార్పల్లి సర్పంచ్ నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ సంపత్, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సుమారు 50 మంది రైతులు పాల్గొన్నారు.

## జనగణనపై అవగాహన సదస్సు; తహసీల్దార్

**కొండాపూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
మండలంలోని మల్కాపూర్ శివారులోని సంయుక్త ఇంటర్నేషనల్ స్కూల్ లో మూడురోజులపాటు నిర్వహించనున్న జనగణన శిక్షణాకార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. సెన్సెస్ 2027 నేపథ్యంలో నియమితులైన సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లకు తహసీల్దార్ అశోక్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి (ఎంఈఓ) దశరథ్, ఏఎస్ఓ లావణ్య, ఫీల్డ్ ట్రైనర్లు రాజమల్లు, ప్రవీణ్‌కుమార్, రాజు, కంప్యూటర్ ఆపరేటర్లు, సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## 141వ మేడేను జయప్రదం చేయండి

**-ఏఐటియుసి జిల్లా సమితి సూచన**

**రామచంద్రాపురం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
141వ మే డేను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా సమితి జిల్లా ప్రజలకు సూచించింది. సోమవారం ఏఐటియుసి జిల్లా సమితి ఆధ్వర్యంలో బీహెచ్ఈఎల్‌లోని ఏఐటియుసి యూనియన్ కార్యాలయంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీహెచ్ఈఎల్ గుర్తింపు సంఘం అధ్యక్షులు ఎస్‌డివి కృష్ణంరాజు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్‌రాజ్యం, బీహెచ్ఈఎల్ గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సి.ప్రవీణ్, మహేశ్వర్‌బాబు, యాదిరెడ్డి, సతీస్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాయసముద్రం చెరువును పరిశీలించిన కమిషనర్

**రామచంద్రాపురం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
సైబరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శ్రీజన రామచంద్రాపురం మాజీ కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ వినతి మేరకు సోమవారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రాయసముద్రం చెరువును పరిశీలించారు. ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి చెరువు సుందరీకరణకు హెచ్ఎండిఎద్వారా 10 కోట్ల రూపాయలను, జిహెచ్ఎంసి ద్వార డ్రైనేజి నీరరు చెరువులో కలువకుండా పైప్ లైన్ ద్వార మళ్లింపు కొరకు 2.50 కోట్ల రూపాయలను మంజూరు చేయించి పనులకు శ్రీకారం చుడుతుంటే భెల్ యాజమాన్యం పనులు అడ్డుకున్నట్లు కమీషనర్ దృష్టికి మాజీ కార్పోరేటర్ పుష్పనగేష్ తీసుకుపోయారు. ఇరిగేషన్, సీఎంసీ, భెల్ యాజమాన్యంతో సమన్వయ సమావేశం నిర్వహించి పనులు త్వరగా ప్రారంభం అయ్యేలా చూడాలని కమిషనర్‌కు మాజీ కార్పోరేటర్ వినతి చేయగా కమీషనర్ సానుకూలంతగా స్పందించినట్లు పుష్పనగేష్ వివరించారు.

## వివాదాల్లోకి మహిళా ప్రజాప్రతినిధులను లాగొద్దు

**-సంధ్యారెడ్డి**

**గుమ్మడిదల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపల్ వైస్‌చైర్మన్ చిమ్ముల సంధ్యారెడ్డి తన రాజీనామాపై వస్తున్న ప్రచారాలను ఖండించారు. తాను ఎక్కడా రాజీనామా చేస్తానని చెప్పలేదని, అనవసర రూమర్లు సృష్టించవద్దని స్పష్టంచేశారు. తనను రాజీనామా చేయమని చెప్పేహక్కు తనను గెలిపించిన ప్రజలకే ఉందని తెలిపారు. గోవర్ధన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి మధ్య ఉన్న వివాదాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని, వారు తమ సమస్యలను తామే పరిష్కరించుకోవాలని స్పష్టంచేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పనిచేయడమే తన లక్ష్యమని తెలిపారు. అభివృద్ధిదిశగా అందరూ కలిసికట్టుగా ముందుకుసాగాలని సంధ్యారెడ్డి పిలుపునిచ్చారు.

## గోమాతను జాతీయ గోమాతగా ప్రకటించాలని తహసీల్దార్‌కు వినతి

**నర్సాపూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
గోసమ్మాన్ ఆహ్వాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం గోమాతను జాతీయ గోమాతగా ప్రకటించాలని కోరుతూ నర్సాపూర్‌లో బిజెపి నాయకులు, గోరక్షణ సమితి నాయకులు, హిందూ నాయకులందరూ కలిసి నర్సాపూర్ మండల తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్, వీరప్ప గురూజీ, సురేందర్ యోగా గురూజీ, కౌన్సిలర్లు శ్రీకాంత్, నిరంజన్‌దాస్, నాయకులు మహేందర్, వాల్‌దాస్ అరవింద్‌గౌడ్, రాములు నాయక్ అనిల్, రైతు రక్షణ సమితి జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ మిరియాల చంద్రశేఖర్, గోరక్షక సమితి సాధువులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత దూషణలకు పోకుండా అభివృద్ధికి సహకరించాలి

**-కౌన్సిలర్ నరేందర్‌రెడ్డి**

**గుమ్మడిదల, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**
మున్సిపల్ మండల అభివృద్ధికి అన్ని పార్టీలు కలిసి పనిచేయాలని, వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని 13వ వార్డు కౌన్సిలర్ మూడు చింతల నరేందర్ రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ నాయకుల సవాల్ నేపథ్యంలో, కాంగ్రెస్ నాయకులు ప్రతిసవాల్ విసిరారు. 13వ వార్డు కౌన్సిలర్‌గా గెలిచిన ఎం.నరేందర్ రెడ్డి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు రావాలని బీఆర్ఎస్ నాయకులు సవాల్ విసిరిన విషయం తెలిసిందే. దీనికి ప్రతిగా, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సతీమణి చిమ్ముల సంధ్యారెడ్డి కూడా రాజీనామాచేయాలని కాంగ్రెస్‌నాయకులు డిమాండ్‌చేశారు. సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు గుమ్మడిదల కానుకుంట చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, రాజీనామా పత్రంతో మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎదుట సుమారు 45 నిమిషాల పాటు ప్రత్యర్థి కోసం ఎదురు చూశారు. అయితే ప్రత్యర్థి హాజరు కాకపోవడంతో, సవాళ్లు విసిరే ముందు ఆలోచించాలని హెచ్చరించారు. అనంతరం ఎంపీ ఆర్ఆర్‌గార్డెన్‌లో విలేకరుల సమావేశం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్‌నాయకులు సురభి నాగేందర్‌గౌడ్, గోకరి జయశంకర్‌గౌడ్, మాజీ గోవర్ధన్‌గౌడ్, వడ్డే కృష్ణ, మద్ది వీరారెడ్డి, కౌన్సిలర్ బ్యాగరీ వరలక్ష్మి ్మ కృష్ణ, సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దారి దిగ్బంధంతో ఉద్రిక్తత

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన సర్పంచ్ శంకరయ్య**



దారిని త్రోగేసిన దృశ్యం

**సదాశివపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
సదాశివపేట మండలం ముబారక్‌పూర్ బి గ్రామంలో గ్రామానికి కీలకమైన దారిని వ్యక్తిగతంగా దిగ్బంధం చేసిన ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామ సర్పంచ్ శంకరయ్య గ్రామస్తులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి ఏళ్ల తరబడి ఉపయోగపడుతున్న దారిని రాజశేఖర్ అనే వ్యక్తి మట్టిని పోసి మూసివేశాడని సర్పంచ్ ఆరోపించారు. ఈ దారి ద్వారా గ్రామ డ్రైనేజీనీరు ముబారక్‌పూర్ బి, పెద్దాపూర్ గ్రామాల శివార్ల మధ్యగా ప్రవహిస్తుందని, ప్రస్తుతం నీటిప్రవాహం పూర్తిగా ఆగిపోయిందని తెలిపారు. మంజీరా పరివాహక ప్రాంతం నుంచి రాత్రి వేళల్లో అక్రమంగా నల్లమట్టిని తరలిస్తున్నాడని ఫిర్యాదు చేసినందుకే కక్షతో ఈచర్యలకు పాల్పడుతున్నాడని శంకరయ్య ఆరోపించారు. అంతేకాకుండా, గ్రామ శ్మశానవాటికకు వెళ్లేందుకు ఇదే ప్రధానదారి కావడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దారిని వెంటనే పునరుద్ధరించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు సర్పంచ్ తెలిపారు.

## మృతిచెందిన రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

**-హుస్నాబాద్ ఆర్డీవోకు బిఆర్ఎస్ నాయకుల వినతి**

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
పట్టణంలోని ఆరెపల్లికి చెందిన రైతు నమిలికొండ ఒదయ్య వడదెబ్బతో మృతిచెందిన ఘటనపై ఆయనకుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం హుస్నాబాద్ ఆర్డీఓ రామూర్తికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సూద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జునరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ.అన్వర్ పాషా, సీనియర్ నాయకులు వంగా వెంకట్రాంరెడ్డి, అలుమల్ల ప్రభాకర్‌రెడ్డి, యాస శ్రీనివాస్, మేకల వికాస్‌యాదవ్, బోడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పటాన్‌చెరులో జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు



ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్‌చెరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
మే 10వ తేదీన పటాన్ చెరు పీవీ నరసింహారావు ఆడిటోరియం కేంద్రంగా ఏర్పాటు చేసిన 10వ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలను విజయవంతం చేయాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. సోమవారం సాయంత్రం పటాన్ చెరులోని తన నివాసంలో కరాటే పోటీలకు సంబంధించిన ఆహ్వానపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి తరం విద్యార్థులు, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా లక్కీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయస్థాయి కరాటే పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. క్రీడ పోటీలకు సంపూర్ణ సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్ కు మార్షల్ ఆర్ట్స్ నిర్వాహకులు రాజు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జెండా ఎగరవేస్తున్న దృశ్యం

**జహీరాబాద్, ఏప్రిల్ 27 (ప్రభాత వార్త):**
బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం జహీరాబాద్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు ఆదేశాల ప్రకారం ఈ వేడుకలను నిర్వహించారు. పట్టణంలోని ఐబీ గెస్ట్ హౌస్ వద్ద పార్టీ గులాబీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, ఝరాసంఘం మండల అధ్యక్షుడు వెంకటేశం, మొగుడంపల్లి మండల అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల అధ్యక్షుడు నర్సింలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాసేవలో పార్టీ పాత్రను గుర్తుచేశారు. కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని పార్టీ పట్ల తమ నిబద్ధతను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు, జహీరాబాద్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు యాకూబ్, అబ్దుల్లా, గౌస్ గౌరీ, మజ్జిగ విశ్వేశ్వర్, ప్రవీణ్, జాకీర్, దీపక్, మహిపాల్, పాండు, నాయకులు పురుషోత్తంరెడ్డి, దత్తాత్రి, నసీర్, చౌహాన్ రవికుమార్, అక్బర్, మహమ్మద్ అలీ, ముత్యాల శివకుమార్, శివకుమార్‌స్వామి, అఫ్సర్ మొహియుద్దీన్, గణేష్, ఆర్. సుభాష్, చంద్రయ్య అలాగే ఆయా గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తున్న మండల అధ్యక్షుడు విట్టల్

**కొండాపూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విఠల్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపన నుంచి ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గోవర్ధన్, సర్పంచ్ స్రవంతి అమరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రుక్మోదిన్ , నాగయ్య, సత్యానందం, నాగేష్, శ్యామ్ రావు, అరవింద్ రెడ్డి, ప్రకాశ్, వెంకటేశం, రాము, మధుసూదన్, ప్రేమానందం, ఇస్మాయిల్, నఫీజ్, పేరోజ్, అజీమ్, రఫీ, ప్రభూగౌడ్, ముజామిల్, అనిల్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండ సీఎం రిలీఫ్‌ఫండ్

**కొమురవెల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
నిరుపేదలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్ అని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన హమ్మద్ యాస్మిన్‌కు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.15,000 సహాయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గీస బిక్షపతి, సిలివేరు సిద్ధప్ప, దాసరి పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## గులాబి జెండానే.. తెలంగాణ రాష్ట్రం

**-ఘనంగా బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ వేడుకలు**



బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**
భారత రాష్ట్ర సమితి 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో గులాబీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పల్లె పల్లెనా.. ప్రతి వార్డు వార్డులో గులాబీ జెండా ఎగురవేసి పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో అన్ని మండలాల సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేశారు.

**తొగుటలో...**
తొగుట మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు సిలువేరి శ్రీనివాస్ గౌడ్, సుతారి రమేష్, కరుణాకర్ రెడ్డి, మాదాసు అరుణ్ కుమార్, రడం భాస్కర్ గౌడ్, చిప్ప నర్సింలు, దోమల కొమురయ్య, వేల్పులస్వామి పాల్గొన్నారు.

**-చిన్నకోడూర్‌లో...**
బిఆర్ఎస్ పార్టీ వార్షికోత్సవం సందర్భంగా చిన్నకోడూరుతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గులాబీ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ,ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిన్నింటి అబ్బిరెడ్డి, జంగిటి శ్రీనివాస్ ,పంపిరి కనకయ్య కాల్వ ఎల్లయ్య, ముల్కల కుంటయ్య గాలిపల్లి అనిల్, రాగి నాగరాజు, గంగ పరిశరాములు, బొంపల్లి బాపురెడ్డి, పానుగంటి రమేష్, రాజశేఖర్ రెడ్డి, నమూన్ల హరీష్, రేగుల దేవయ్య, యాట సత్యలక్ష్మి ్మ యాదయ్య, గుర్రాల రాజారెడ్డి ఏలేటి రాజారెడ్డి, సురేందర్ రెడ్డి, సురగోని రవి గౌడ్, పి సురేందర్ రెడ్డి మద్దికుంట నవీన్, కామ శ్రీనివాసు, సదానందం గౌడ్, మెడికల్ వెంకటేశం, లెంకలపల్లి హరీష్, గోవింద గిరి స్వామి, మోసర్ల మధుసూదన్ రెడ్డి, కుసుమ రవీందర్ రెడ్డి, గుండెల్ని వేణు, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, బబ్బురు బాలకృష్ణ బబ్బురు గణేష్ ఎయ్య రాజయ్య, రఘు ఆవుదుర్తి మహేందర్, కీసర పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

**కొండపాక...**
కొండపాక మండలంలోని కుకునూరుపల్లి, లకుడారం, మెదినిపూర్, మాత్పల్లి, మంగోలు, తిప్పారం, కొండపాక, దుద్దెడ, వెలీకట్ట, రవీంద్రనగర్, తిమ్మారెడ్డి పల్లి, తదితర అన్నిగ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీజెండాలను గ్రామపార్టీ అధ్యక్షులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డుసభ్యులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండలపార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న బిఆర్ఎస్ శ్రేణులు

**మనూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండలంలోని మైకోడ్ తదితర గ్రామాల్లో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద బిఆర్ఎస్ జండాలను ఆవిష్కరించి వేడుకలను వేడుకగా జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో మల్లేష్ యాదవ్, నర్సింలు, సమద్, సంగమేశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ, శంకర్, ఖాజా, మైకోడ్ కార్యక్రమంలో సర్పంచ్ కర్ణం కృష్ణ, చంద్రకాంత్, సుధాకర్, విజయకుమార్, మోహన్‌రావు, లక్ష్మణ్ నాయక్ శ్రీనివాసరావు, పండరి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



జగదేవ్‌పూర్‌లో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న పనుగట్ల శ్రీనివాస్‌గౌడ్

**జగదేవ్‌పూర్, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త):**
జగదేవ్‌పూర్ మండలకేంద్రంతో పాటు మండల పరిధిలోని చాట్లపల్లి, మునిగడప, వట్టిపల్లి, తీగుల్, దౌలాపూర్ తదితర గ్రామాల్లో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆయా గ్రామాల అధ్యక్షులు జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్‌గౌడ్ బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, బిఆర్ఎస్ జగదేవ్‌పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ద నాగరాజు, నాయకులు అంకిళ్ల యాదవరెడ్డి, కిరణ్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, చెక్కల పరమేశ్వర్, కుమార్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్, మహేష్, బాల్‌నర్సయ్య, సత్యనారాయణ, వెంకటేశం, పనుగట్ల వంశీ, నర్సింలు, ఎగుర్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ త్యాగ ఫలితమే తెలంగాణ

**-గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్**



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్

**గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
కెసిఆర్ త్యాగ ఫలితం వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో బిఆర్ఎస్ 26వ ఆవిర్భావం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్, హరీష్‌రావులు లేకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమయ్యేది కాదని అన్నారు. తెలంగాణ ప్రజల కల సాకారం చేసిన కెసిఆర్, హరీష్‌రావులపై కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్‌రెడ్డి అక్కసు వెల్లగక్కుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



బిఆర్ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్

**గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. 17వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావు, 20వ వార్డులో కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్‌లు బిఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మామిడి శంకర్, తాళ్ల నాగరాజు, వేణు, హనుమంతరెడ్డి, ఎర్రవాడ బాలకృష్ణ, కరీం, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, ఉప్పల సతీష్, శ్రీనివాస్, మల్లారెడ్డి, నరసింహారెడ్డి, శ్యామల, ప్రవీణ్, శివ, ప్రశాంత్, గుంటుకు నర్సింలు, మేర వేణు, తలకొక్కుల పద్మ, సయీద్‌పాషా, రాజు, చంద్రం పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అంటేనే...ప్రజలకు భరోసా

**-గౌరి శంకర్...**

**కొల్చారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ పార్టీ అంటేనే...ప్రజలకు ఓ భరోసా అని, బీఆర్ఎస్ పార్టీ 26 వసంతలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు, కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కొల్చారం మండలాధ్యక్షుడు రాంపల్లి గౌరీశంకర్, యువతవిభాగం అధ్యక్షుడు కొనపూర్ సంతోష్‌రావు, మాజీజడ్పీటీసీ ముత్యంగారి మేఘమాలసంతోష్, బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్ నింపింది. ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని కొల్చారం మండలంలోని గ్రామలన్ని మరోమారు గులాబీమయం అయ్యాయి. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పార్టీ నాయకులు రాజాగౌడ్, గ్యాస్ కృష్ణ, నాగయ్య, దుర్గాప్రసాద్‌గౌడ్, కిష్టయ్య, ఏరోళ్ల శ్రీనివాస్, పాండ్ర వెంకటేశం, కొరంపల్లి గోపి, బాగారెడ్డి, చిట్యాల యాదయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్, కాశి, షకీల్, కిష్టయ్య, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు తదితరులు

**నర్సాపూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతేగాక నర్సాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ జెండాలను ఎగురవేశారు. నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు, బిఆర్ఎస్ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ జెండాను ఎగరవేశారు. మండలపరిధిలోని తుజాల్‌పూర్ తదితర గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బాగంగా పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్ ,మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నహీముద్దీన్, కౌన్సిలర్ కండెల రాజు, నాయకులు పంబల బిక్షపతి, ఆనంద్ కుమార్, బాల్ రెడ్డి, ఆంజనేయులు, రింగుల ప్రసాద్, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



ఎల్ఐజి బస్టాప్ వద్ద బిఆర్ఎస్ జండాను ఆవిష్కరిస్తున్న ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాలను పటాన్‌చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి వెన్నవరం ఆదర్శరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. భారతీ నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి బస్టాప్, రామచంద్రాపురం బాలవిహార్ పార్క్ సమీపంలో, పటాన్‌చెరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ జండాలను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, పటాన్‌చెరు, రామచంద్రాపురం మాజీ కార్పోరేటర్‌లు కుమార్ యాదవ్, తొంట అంజయ్య కురుమ, పటాన్‌చెరు మాజీ జడ్పీటిసి సభ్యులు శ్రీకాంత్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, కుమార్‌గౌడ్, పృథ్వీరాజ్, సాయి చరణ్ గౌడ్, పరమేష్ యాదవ్, రాణి యాదవ్, క్రాంతి, గోవింద్ యాదవ్, బూస్, పాటి సత్యనారాయణ, దేవేంద్రచారి,ఐలేష్ యాదవ్, అజీమ్, గౌస్, కుతుబుద్దీన్, జాకీర్, మహేష్, నరేష్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## నోటీసులు అందజేసిన అక్కన్నపేట జిపిఓ

**అక్కన్నపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
అక్కన్నపేట మండలపరిధిలో సాదాబాయన ద్వారా 2020 సంవత్సరంలో మీసేవ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న రైతులకు సోమవారం అక్కన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతులకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా జీపీవో గంగరాజు రైతుల జాబితా ఆధారంగా మండల పరిధిలో 480 నోటీసులను పంపిణీ చేశారు. అందిన దరఖాస్తులపై విచారణ చేపట్టి అర్హులైన రైతులకు పట్టాలు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు నోటీసులు అందుకున్న వెంటనే సంబంధిత పత్రాలతో విచారణకు హాజరై సహకరించాలని ఆయన సూచించారు.

## ఓం శాంతి ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్

**నర్సాపూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
ప్రజాపతి బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం నర్సాపూర్ ఓం శాంతి కేంద్రంలో విద్యార్థులకు సమ్మర్ క్యాంపును సోమవారం ప్రారంభించారు. ఈ సమ్మర్ క్యాంపును నర్సాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మి రాజు యాదవ్ చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓం శాంతి కేంద్రం నిర్వాహకులు మాట్లాడుతూ ఓం శాంతి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సమ్మర్ క్యాంప్ ఈనెల 27 సోమవారం నుండి మే 1 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపులో 10 నుండి 20 సంవత్సరాల వయసు గల విద్యార్థులు పాల్గొంటారని పేర్కొంటూ ఈ క్యాంపులో విద్యార్థులకు ప్రతిరోజు చిల్డ్రన్స్ గేమ్స్ పజిల్స్ పాటలు, డ్రాయింగ్‌తోపాటు యోగ మెడిటేషన్ వంటివి ఉచితంగా నేర్పించబడునని తెలిపారు. అంతేగాక మహిళలకు కుట్టు మిషన్ నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపు లో చేరడానికి ఆసక్తిగల విద్యార్థులు కేంద్రంలో సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థులకు పుస్తకాలు పెన్సిల్లు పెన్నులు తదితర వస్తువులను మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మి రాజు యాదవ్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మిరాజు యాదవ్ తో పాటు గౌరవ అధ్యక్షులు వీరప్ప గురూజీ, యోగ గురువు సురేందర్ గురూజీ, శ్రీనివాస్, శోభ, బ్రహ్మం, రాజేష్, హరిత, సుభాషిణి, ఓం శాంతి నిర్వాహకులు సునీతతో పాటు బృందం పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**-నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**పెద్దశంకరంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

పేదల సొంతింటికలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభు త్వ ప్రధానలక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రామోజీపల్లి గ్రామంలో ఈశ్వరమ్మ నిర్మించుకున్న ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మపథకం ద్వారా గృహాలను మంజూరుచేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వపథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ నూతన గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలుచేశారు. ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమంకోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతుందని ప్రజలు వాటిని సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నారా గౌడ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెరుమాల్‌గౌడ్, సర్పంచులు జయశీల, అనంత రావు. సాయిలు, శ్రీనివాస్, నాయకులు దాచా సంగమేశ్వర్, రమేష్‌బాబు, చందర్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## డాక్టరేట్ పొందిన ఈశ్వర్‌కు సన్మానం

**అక్కన్నపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

అక్కన్నపేట మండలానికి చెందిన నారదాసు ఈశ్వర్ డాక్టరేట్ పట్టా సాధించడంతో మండల అధికారులు ఘనంగా సన్మానించారు. అక్కన్నపేట తహసీల్దార్ సింహాచలం మధుసూదన్, ఎంపిడివో భానోతు జయరాంనాయక్, మండల విద్యాధికారి గుగులోతు రంగనాయక్ కలిసి ఈశ్వర్‌ను అభినందించి శాలువాతో సత్కరించారు. గత శనివారం ఢిల్లీలో నిర్వహించిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో గ్రామీణ అభివృద్ధి, రైతు సాధికారత విభాగంలో ఈశ్వర్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ ఈశ్వర్ సాధించిన విజయంతో మండలానికి గౌరవం తీసుకువచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో గిర్దావార్లు జంగపెల్లి యాదగిరి, సయ్యద్ జహీద్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంతారావు, జిపివో గంగరాజు, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ సరితతోపాటు మండల అధికారులు, సర్పంచులు పాల్గొని ఈశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్డీఓకు వినతిపత్రం అందజేసిన తండా రైతులు

**అక్కన్నపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

అక్కన్నపేట మండలంలోని సేవాలాల్ మహారాజ్ తండాకు చెందిన రైతులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం రోజు హుస్నాబాద్ ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం, తండాకు చెందిన దాదాపు 90 కుటుంబాల 300ఎకరాల భూమి గౌరవెల్లి ప్రాజెక్టులో కొంతమేరకు కోల్పోయిందన్నారు. మిగిలిన భూములకు ఇప్పటివరకు పట్టాలు ఇవ్వకపోవడంతో తాము సాగుచేసిన పంటవివరాలు ఐకెపి సెంటర్‌లో ఆన్‌లైన్‌లో నమోదు కావడం లేదని వాపోయారు. దీంతో భూములు ఆన్లైన్లో లేకపోవడంతో రైతులు పండించిన వడ్లు కొనుగోలుచేయడం లేదని తెలిపారు. తక్షణమే స్పందించి మిగిలి ఉన్న భూములకు పట్టాలు మంజూరు చేసి, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి వడ్లు కొనుగోలుచేసేలా చర్యలుతీసుకోవాలని రైతులు ఆర్డీఓను కోరారు. కార్యక్రమంలో తండాకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్థులు

## కామారతి బీరప్ప కళ్యాణోత్సవంలో బాపుమల్‌శెట్టి



కామారతి బీరప్ప కళ్యాణోత్సవంలో రాష్ట్ర చైర్మన్ బాపు మల్‌శెట్టి

**మనూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

మండలపరిధిలోని రాయిపల్లిలో అంగరంగవైభవంగా కొనసాగిన శ్రీ కామారతి బీరప్ప కళ్యాణమహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకందారుల సంక్షేమసంఘం రాష్ట్రచైర్మన్ బాపుమల్‌శెట్టి పాల్గొని ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. బీర్ల డోలులతో బాజాభజంత్రీలతో, బోనాలతో కళ్యాణమహోత్సవాలు నేత్రపర్వంగా కొనసాగాయి. కార్యక్రమంలో గొర్రెల, మేకల పెంపకందార్ల సంక్షేమ సంఘం నారాయణఖేడ్ నియోజకవర్గం అధ్యక్షులు డి.ఓంప్రకాష్, కురుమ ఉద్యోగులసంఘం అధ్యక్షులు నర్సింలు, మాజీసర్పంచి రాంచందర్‌ముదిరాజ్, బిసిసంఘం నాయకులు రాజశేఖర్, సర్వ మాణిక్యంముదిరాజ్, కురుమసంఘం మండల ఉపాధ్యక్షులు విశ్వనాథ్‌కురుమ, సంఘంనాయకులు ప్రభాకర్, విఠల్, భూమయ్య, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆవును జాతీయ జంతువుగా గుర్తించాలి

**-డిప్యూటీ తహసీల్దార్‌కు యువకుల వినతి**



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న యువకుల దృశ్యం

**మనూర్, ఏప్రిల్న27, ప్రభాతవార్త:**

ఆవును (గోమాతను) జాతీయజంతువుగా గుర్తించాలని మండల కేంద్రమైన మనూర్‌లో సోమవారం గ్రామయువకులు ఆంజనేయస్వామి ఆలయంనుంచి తహసీల్దార్ కార్యాలయంవరకు ర్యాలీగావెళ్లి డిప్యూటీ తహసీల్దార్ ఆదర్శ్ కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా యువకులు మాట్లాడుతూ తల్లిలాంటి గోవును గోవధచేయవద్దని, గోవును జాతీయజంతువుగా గుర్తించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మర్పల్లి ధర్మారెడ్డి, భూపాల్ రెడ్డి, సంతోష్, సాయిరెడ్డి, బాగారెడ్డి, యువకులు పాల్గొన్నారు.

## గోవును జాతీయ జంతువుగా గుర్తించాలి

**-తహసీల్దార్‌కు న్యాల్‌కల్ వాసుల వినతి**



తహసీల్దార్ ప్రభులుకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**న్యాల్‌కల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

కులమతాలకు అతీతంగా అందరి ఆకలితీరుస్తున్న గోవును జాతీయ జంతువుగా గుర్తించాలని వినతిచేస్తూ సోమవారం తహసీల్దార్ ప్రభులుకు న్యాల్ కల్ గ్రామస్థులు వినతిపత్రం అందచేశారు. గ్రామాల్లో గోవధను అడ్డుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో రాంచందర్‌పవార్, మున్నూర్ అశోక్, కుమ్మరి రాజు, గార్లపల్లి సాయి, శేఖర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబాన్ని పరామర్శించిన కోదండరెడ్డి

**కంగ్టి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

ఆత్మహత్య చేసుకున్న మండల పరిధిలోని గాజుల్‌పాడ్ గ్రామానికి చెందిన రైతు మాధవరావు పాటిల్ (61) కుటుంబాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్‌అండ్‌ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, లీగల్ ఇంపార్టెంట్ అండ్ అసిస్టెంట్‌ఫర్‌ఫార్మర్ సొసైటీ సంస్థ అధ్యక్షులు భూమి సునీల్, నారాయణఖేడ్ సబ్‌కలెక్టర్ ఉమాహారతి, జిల్లా అదనపు ఎస్పీ చైతన్యలు గాజులపాడుకు చేరుకుని రైతు కుటుంబాన్ని పరామర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ చట్టం అమలుతో మాధవరావు పాటిల్‌కు చెందిన భూమి అదేగ్రామానికి చెందిన కిషన్‌రావు పేరుపై అక్రమంగా రిజిస్ట్రేషన్ కావడంతో మాధవరావు 9ఏళ్లపాటు తహసీల్దార్ కార్యాలయంచుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోవడంతోనే మాధవరావు విరక్తిచెంది ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబసభ్యులు, గ్రామస్థులు కోదండరెడ్డిదృష్టికి తీసుకుపోయారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ మాధవరావు పాటిల్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీచేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బిజెపి నాయకులు

**-ఎమ్మార్వో ద్వారా రాష్ట్రపతికి బిజెపి వినతి**

**రామాయంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

గోమాతను జాతీయప్రాణిగా, జాతీయజంతువుగా ప్రకటించాలని కోరుతూ బిజెపి రామాయంపేట పట్టణశాఖ అధ్యక్షుడు శీలం అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు స్థానిక ఎమ్మార్వో రజినికుమారికి సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ వినతి పత్రాన్ని ఎమ్మార్వో ద్వారా రాష్ట్రపతి, గవర్నర్, ప్రధానమంత్రికి పంపడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ ఇటీవలకాలంలో ఆవులపై అనేకదాడులు జరుగుతున్నాయని, దీనివల్ల ఆవులజాతి అంతరించిపోయే ప్రమాదం ఏర్పడిందని, హిందువుల మనోభావాలను రక్షించడంకోసం గోమాతకు జాతీయ హోదా కల్పించాలని కోరారు. ఈమేరకు రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్లకు ఎమ్మార్వోద్వారా వినతి పత్రాలు సమర్పించినట్లు తెలిపారు. అనంతరం జై గోమాత, జైజై గోమాత అంటూ పెద్ద ఎత్తున నినాదాలుచేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, అక్కన్నపేట సర్పంచ్ బక్కయ్యగారి యాదగిరి, రాంపూర్ గ్రామ సర్పంచి పొన్నబోయిన ప్రవీణ్‌కుమార్, కటిక కార్తీక్, బాసం అనిల్ కుమార్, ఈప్ప రవీందర్, డాక్టర్ బాలరాజ్, సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కో-ఆప్షన్ పదవులు ఇప్పట్లో లేనట్టే..

**-దసరా తర్వాతే కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక?**




గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయం

**గజ్వేల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

కో-ఆప్షన్‌సభ్యుల ఎన్నికపై గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లో ఉత్కంఠ నెలకొంది. మున్సిపాలిటీలో 4 కో-ఆప్షన్‌లు ఉండగా మైనార్టీలకు 2, మాజీ ప్రజాప్రతినిధులకు, ఇతర కోటా నుంచి రెండుస్థానాలను కేటాయించిన సంగతి తెలిసిందే. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో కో-ఆప్షన్ పదవి కోసం 40మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలుచేశారు. కో-ఆప్షన్ పదవి వాస్తవానికి ఎప్పుడోపూర్తయ్యేది, కానీ 40మంది సభ్యులు కో-ఆప్షన్ పదవికోసం దరఖాస్తుచేయడంతో సంబంధిత బిఆర్‌ఎస్ అధిష్ఠానం కో-ఆప్షన్ పదవులను వాయిదావేసింది. మాజీమంత్రి హరీష్ రావు, గజ్వేల్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డిలు మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్లతోపాటు పార్టీ ముఖ్యనేతల అభిప్రాయాలను తీసుకుంటున్నప్పటికీ, గతంలో కంటే ఎక్కువ దరఖాస్తులు రావడంతో ఏ ఒక్క నాయకుడిని ఇబ్బందికి గురిచేయవద్దనే ఆలోచనతో కో-ఆప్షన్ ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు సమాచారం. కో-ఆప్షన్ ఎన్నికపై బిఆర్‌ఎస్ నాయకులు ఆచితూచి ఆలోచన చేస్తున్నారు. కో-ఆప్షన్ పదవులకోసం కాంగ్రెస్‌పార్టీకి చెందిన నేతలు సైతం పోటీలో ఉండటంతో చర్చనీయాంశంగా మారింది. మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు ఎలాగైనా నాకు కో-ఆప్షన్ పదవివస్తుందనే ఆశతో చాలామంది ఉండడంతో కో-ఆప్షన్ పదవుల కోసం దసరావరకు వేచిచూడాల్సిందే. పదవికోసం దరఖాస్తు చేసుకున్న వారు బిఆర్‌ఎస్ బడానాయకుల వద్దకు చక్కర్లు కొడుతున్నారు. ఏది ఏమైనా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికల బిఆర్‌ఎస్ నాయకులకు తలపట్టుకున్నట్లుగా ఉన్నది.

# కాంగ్రెస్ పోవాలి కెసిఆర్ రావాలి

**-మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**-గజ్వేల్‌లో ఘనంగా బిఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం**

**గజ్వేల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పోవాలి, కెసిఆర్ రావాలని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్‌పట్టణంలో బిఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణతల్లి విగ్రహం వద్ద పార్టీజెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రసాధన కోసం ఏర్పడిన ఉద్యమపార్టీగా ఢిల్లీ మెడలువంచి తెలంగాణను సాధించినఘనత కెసిఆర్‌ది అన్నారు. ఎన్నెన్నో త్యాగాలు, బలిదానాల పునాదులమీద సాధించిన తెలంగాణ నేడు రేవంత్‌రెడ్డి కబంధహస్తాలలో విధ్వంసం అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలపాలనలో ప్రజలజీవితాలు నలిగిపోతున్నాయని, రైతులు బిచ్చగాళ్ళు అవుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి.రాజమౌళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మున్సిపల్ వైస్ చైర్మన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావు, జకియొద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, యువజన అధ్యక్షుడు స్వామిచారి, పందరి రవీందర్‌రావు, ఊడెం కృష్ణారెడ్డి, బాలమణి, లతీఫ్, ఎన్‌సి.సంతోష్, గోలి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## గేట్‌కు ఉచిత కోచింగ్ ప్రారంభం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

హుస్నాబాద్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలో గేట్ పరీక్షపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఐఈఎస్ అభ్యర్థి చింతల రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు ఉపన్యాసం అందించారు. ఈ సందర్భంగా మే 1వ తేదీ నుండి గేట్‌కు ఉచిత కోచింగ్ తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. గేట్ పరీక్షకు సిద్ధమయ్యే విధానం, సబ్జెక్ట్ ప్రణాళిక, సమయ నిర్వహణ వంటి కీలక అంశాలపై విద్యార్థులకు వివరించారు. అదనంగా ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు, పరిశోధనారంగంలో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు. విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఉమేష్‌కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సతీష్‌కుమార్ ఈకార్యక్రమాన్ని అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.తిరుపతిరెడ్డి, అధ్యాపకులు చింతల రమేష్‌ను సత్కరించారు.

## సిర్గాపూర్‌లో సెన్సస్ 2026పై శిక్షణ

**జహీరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం సూపర్‌వైజర్లకు, ఎన్యూమరేటర్లకు సెన్సస్ 2026పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 10సంవత్సరాలకు ఒక మారు నిర్వహించే జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధికి దోహదపడుతుందని డిప్యూటీ తహసీల్దార్ హేమంత్‌కుమార్ అన్నారు. ఎండలు మండుతున్నందున ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ మధన్‌రావు, జూనియర్ సహాయకులు వినయ్‌కుమార్, ఆర్‌పిలు ఎంఎ రహీమ్, సంగ్‌శెట్టి, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కెజిబివి పాఠశాలను కొనసాగించాలి

**ప్రజావాణిలో కెబిపిఎస్ నాయకులు గణపతి దరఖాస్తు**

**నాగల్‌గిద్ద, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

నాగల్‌గిద్ద మండలానికి మంజూరైన కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను నాగల్‌గిద్దలోనే కొనసాగించాలని కెవిపిఎస్ నాయకులు కర్పణ గణపతి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ సంగ్రామ్‌రెడ్డికి సోమవారం దరఖాస్తు అందచేశారు. ఈ సందర్భంగా గణపతి మాట్లాడుతూ మండలానికి మంజూరైన పాఠశాల గత 5 సంవత్సరాలుగా నారాయణఖేడ్ పట్టణంలోనే కొనసాగుతోందని గుర్తుచేశారు. విద్యార్థినుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని నాగల్‌గిద్దలో సౌకర్యాలు ఏర్పాటుచేసి నాగల్‌గిద్దలోనే పాఠశాల కొనసాగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## తోర్నాల్‌లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**-చెరుకుపంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు విజయ్‌కుమార్, విజయలక్ష్మి**



తోర్నాల్‌లో పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

**మనూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తోర్నాల్ గ్రామంలో సోమవారం రైతులు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యాల్‌కల్ మండలం బసంత్‌పూర్ గ్రామంలోని వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ యం విజయ్‌కుమార్, శాస్త్రవేత్త విజయలక్ష్మిలు హాజరై చెరుకుపంటలో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు, ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, సమగ్ర పంట నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో అధిక పంటల దిగుబడులపై రైతులు లేవనెత్తిన ప్రశ్నలకు శాస్త్రవేత్తలు నివృత్తి పరిచారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్‌పాటిల్, మండల వ్యవసాయ అధికారి మహేష్ చౌహాన్, ఏఈఓ వెంకటేష్, మాగీ షుగర్ ఫ్యాకరీ సిబ్బంది, ప్రసాద్, శ్రీరామ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి



వినతి పత్రం ఇస్తున్న గో సేవకులు

**పెద్దశంకరంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

ప్రభుత్వం గోవును జాతీయజంతువుగా ప్రకటించాలని గోసేవకులు సోమవారం పెద్దశంకరంపేటలో తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రమేష్‌కు వినతి పత్రం సమర్పించారు. గోసమ్మన్, గోఆరాధన ఉద్యమంలో భాగంగా పెద్దశంకరంపేటలో గోసేవా ప్రముక్ మోహన్‌లాల్ ఆధ్వర్యంలో గోసేవకులు రామాలయం నుండి పట్టణ పురవీధుల గుండా భజనలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో హిందూ సంఘాల బాధ్యులు యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు రైతులకు అవగాహన సదస్సు: ఎఓ రాము

**మర్యుక్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

పంటలసాగు, విత్తనాల ఎంపిక, యూరియావినియోగం, సాంకేతిక వినియోగం తదితర అంశాలపై మంగళవారం మండలకేంద్రం మర్యుక్ రైతువేదికలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి రాము తెలిపారు. ఉదయం 9గంటల నుండి రైతు వేదికలో కృషి విజ్ఞాన కేంద్రం తోర్నాలశాస్త్రవేత్తలు రైతులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడంతోపాటు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సర్టిఫికెట్ల పంపిణీ



సర్టిఫికెట్‌లు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ రజనికుమారి

**రామాయంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో భాగంగాచేపట్టిన ప్రతిష్ఠాత్మక 99రోజుల కార్యక్రమంలోభాగంగా సోమవారం రామాయంపేట మండలంలోని స్వామివివేకానంద ఆవాసవిద్యాలయంలో సర్టిఫికెట్లపంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు, లబ్ధిదారులకు శిక్షణలు పూర్తి చేసిన సందర్భంగా తహసీల్దార్ రజనికుమారి సర్టిఫికెట్లు అందజేసారు. ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# హిందూవులంతా ఐక్యంగా ఉండాలి

**-ఆశ్రమపీఠాధిపతి కరణ్ గజేంద్రభారతి...**

**మనూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

హిందువులంతా ఐకమత్యంగా ఉండాలని అంతర్గామ ఆశ్రమపీఠాధిపతి కరణ్ గజేంద్ర భారతి మహారాజ్, ప్రచారకర్త మహిళా వక్త అనసుజరెడ్డిలు అన్నారు. మండల కేంద్రమైన మనూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన హిందూసమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరణ్ గజేంద్రభారతి మహారాజ్, అనసుజరెడ్డిలు హాజరై హిందువులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి. మండలంలోని ఆయా గ్రామాల నుంచి హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మనూర్‌లో హిందూ సమ్మేళనంలో పాల్గొన్న ప్రజల దృశ్యం

## ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

**-డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు**

**గజ్వేల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**

ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని పలు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పిహెచ్‌సిలలో ల్యాబ్ టెక్నీషియన్ల కొరతతో రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రత్యేకంగా ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడం వల్ల రక్త పరీక్షలు, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధుల నిర్ధారణలో ఆలస్యం జరుగుతుందన్నారు. వెంటనే ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

# ఫీజు బకాయిలపై ఎబివిపి నిరాహారదీక్ష

**-ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎబివిపి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిరాహార దీక్ష చేపట్టారు. పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం దీక్షను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎబివిపి స్టేట్ వర్కింగ్ కమిటీసభ్యుడు, జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య మాట్లాడుతూ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు ఫీజులు చెల్లించలేక చదువులను మధ్యలోనే ఆపాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలనేకుట్రలో భాగంగా ప్రభుత్వం హైకోర్టులో కేసు విషయంలో సరైన స్పందన ఇవ్వడంలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదలచేయాలని, లేకపోతే రాబోయేరోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. దీక్షలో రాష్ట్ర హాస్టల్స్ కోకన్వీనర్ పవన్, వనవాసి కోకన్వీనర్ పరశురాం, కార్యవర్గసభ్యులు ఫణిందర్, మహేందర్, కార్యదర్శులు జస్వంత్, గురు, మహిళాకార్యదర్శి మృదుల, అంజి, లోకేష్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఆదిత్య